942

STUDENTS LITERARY ASSOCIATION LIBRARY
942
~~207~~

~~1098~~

మనుచరిత్ర దోషారోపణఖండనగ్రంథములో నీశుద్ధపత్రికం జేర్పవలయును

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
7	17	సూర్యనార్యునకు	సూరనార్యునకు
11	5	ముఃకిఁ బొడకట్టు	మునికిఁ బొడకట్టి
12	6-7	అంమచేతఁగథ	అందుచేతనాకథ
,,	22	వాటికి	నింటికి
13	11	తథాహమధ్య	తథాహమద్య
,,	20	అతిథింత	అతిథింతం
14	6	బహుయాత్	జుహుయాత్
,,	19	నాగపగలింటి	నాపగలింటి
15	7	ఁదవ	సదన
,,	12	వనియస్థిరపఱచు	వనిస్థిరపఱచు

9A2

14 పుటలో 2 పంక్తిలో హిమవత్పర్వతమునకు అను పదము తరువాతనీక్రింది మాటలం జేర్చికొని చదువుకొనునది— "నీగెనను కొండమేని ప్రవరుని విలఁబముచచి సిద్ధుఁడతనిని దీసికొనివచ్చుటకు హిమవన్నగమునకు"

శ్రీ శ్రీధరాయ నమః.

మనుచరిత్రపైఁ గోపల్లివారి దోషారోపణములును
తత్ఖండనములునుంగల గ్రంథము.

అముద్రితగ్రంథచింతామణ్యనుబంధము.

శ్రీ, కోపల్లి వేంకటరమణరావు బి. ఏ. గారు ఆనందముద్రణశాలాప్రకాశిత మనుచరిత్రమునకు నొకపీఠిక వ్రాసియున్నారు. అందులోఁ గొన్నిదోషములుమనుచరిత్రయందున్నవని యారోపించియున్నారు. అయిదిటిని లక్షణవిరుద్ధములనియు (XViii—XiX పుటలు) రెండింటిని గథాసందర్భభ్రంశకంబులనియు (XXXii—XXXiii పుటలు) నుడివియున్నారు. ఆంధ్రకవితాపితామహుండని ప్రసిద్ధికెక్కిన పెద్దనార్యునివంటివారిపై దోషములారోపింపకమును పెంతయుఁ బరమపరిశీలనంబులావశ్యకంబులు. పేరునకుఁదగిన పీఠికాకారులు పండితంమన్యులారోపించుదోషములంగనఁబఱచుచు నవిదోషంబులుకావని నిరూపించుట సాధారణముగా వాడుకయైయున్నది. అదియటుండఁగా లేనిదోషంబులను జూపుట మిగులనాశ్చర్యకరమైయున్నది. శ్రీరావుగారుదాహరించినదోషంబులన్నియు దోషంబులుగావని నేనిట వ్రాయఁబూనినాఁడను.

"ఇంతకుమించి లక్షణవిరుద్ధంబులు మందునకైన నీకృతియందుఁ గానరావు" అని యుపసంహరించుచునీక్రిందిదోషపంచకమును రావుగారు వ్యక్తపఱచియున్నారు.

I. మొదటియాక్షేపణ. "కవిత్రయమువా రుపయోగింపని రగడవృత్తము పెద్దనగారు తురుష్కస్వరానుసారముగాఁ గల్పించిమనుచరిత్రమందుపయోగించినందున నితరకవులటులనే యుపయోగించుచువచ్చిరి".

ఖండనము. అన్నివృత్తములునుగవిత్రయమువా రుపయోగింపలేదన్న మాట నిశ్చయముకదా- వారిగ్రంథములలోఁ గానరానివృత్తములు పెక్కు లితరకవు లుపయోగించియున్నారు. పెద్దన్నగారు రగడవృత్తమునుగల్పింప లేదు. అప్పటికి 200సంవత్సరముల పూర్వమున ననఁగాఁ బ్రతాపరుద్రుని కాలమందున్న పాల్కురికి సోమనాథుఁడు బసవరగడ, గంగోత్పత్తిరగడ, సద్గురురగడ, యనుగ్రంథములు రచించినాఁడని, బ్రి- రావుబహద్దరు వీరేశలింగముపంతులవా రాంధ్రకవులచరిత్రమందు వ్రాసియున్నారు. సోమనాథునితో సమకాలికుఁడైన విన్నకోట పెద్దన్న కావ్యాలంకారచూడా మణియందు, క॥ సరిఁజౌపదితేఁకలచేఁ। బరువడి నుత్సాహవృత్తపదయుగళ ముచే । నిరవుగ వడిప్రాసంబుల । నరుదుగ రచియింపరగడయగుఁ దగు వృత్తిన్॥ అనిచెప్పినాఁడు. క॥ కొదలేనినైపుణులఁజౌ । పదిచేసుత్సాహ వృత్తపదయుగ్మముచేఁ । దుదనాదినిఁబ్రాసంబుల। వదలకవిరచింపవలయు బ్రాజ్ఞులురగడన్॥ అని యప్పకవియుఁజెప్పియున్నాఁడు. మఱియును సీ॥ కందభేదములౌటగాక యుత్సాహంబు ...... తొమ్మిదివిధములతో నొప్పురగడలు జాతులు;నవవిధగీతంబులును సీససప్తకంబును నుపజాతు లయ్యె॥గీ॥ననుచుసన్నయభట్టుభీమనయుఁబెద్ద। సచివుఁడును జెప్పిరందముగ దామ చేసినఛందములను॥ " అని యప్పకవి వ్రాయుటచే విన్నకోట పెద్ద నాదికాలములోమాత్రమేగాక నన్నయభీమనకాలములోఁ గూడ రగడ యుండినట్లుతోఁచుచున్నది. వైతాళీయభేదంబులైనరగడ లనేకంబులుగల వందుఁ బ్రసిద్ధంబులైనసహాయప్రచారాది నవవిధంబునుప్రబంధములవర్తిల్లు ననియు, " క॥ ఖ్యాతిగనురగడలందును । వైతాళీయాఖ్యవృత్త వారము లందున్ । బీతాంబరగురువునకున్ । రీతిగఁగృతులన్ లఘువులు రెండేసియు గున్॥అనియు నప్పకవిచెప్పుటచేత వైతాళీయాజాతివృత్తంబులుంబోలె రగడ లును గవిత్రయమువారికి నపూర్వములుకావనితోఁచుచున్నది. ఇటసీసాది కములయు నకరాదికములయు నుత్పత్తిఁగుఱించివ్రాయన నావశ్యకము. మఱియునుమహమ్మదీయుల యాచారములు ప్రబలినందున వారి లయతాళ

స్వరంబులు ప్రజలకనురాగంబు పుట్టించుచుండెనుగనుక పెద్దన్నగారు తదనుసారంబుగా రగడవృత్తంబును గల్పించినారఁట! అట్లైని "కేకేకోకిలమాభజమానం కించిదుదంచయ పంచమగానమ్ । నోచేత్త్వామిహ కోజానీతే కాకకదంబకపిహితే చూతే॥ అను శ్లోకమునుజూచి మనముఢిల్లీచక్రవర్తిసంతోషమునకై పండితరాజు తురుష్కస్వరముతో నీపదాకులకమునుగల్పించెనని చెప్పటసయుక్తమెప్పునుగదా? మనవృత్తములు లయతాళసమన్వితములుకావని భ్రమసి శ్రీవేంకటరమణరావుగారిటులఁబొరఁబడిరి కాఁబోలు. క॥ పటుమతినటమున్నమసగ। నట్టుండీశుఁడువాచకాభినయమునకై। యుత్కటయతిలయమయతాళ। స్ఫుటవికటచ్ఛందమందముగ నొనరించెన్॥ అని కావ్యాలంకారచూడామణి.

II. రెండవయాక్షేపణ. "పృథ్వీవృత్తమునకుఁ బదునాల్గవయక్షరము యతిస్థానమనియప్పకవీయాదిలక్షణగ్రంథములందెల్లవ్రాయఁబడియుండఁగా నీకవి యీమనుచరిత్రమందుఁదొమ్మిదవయక్షరము యతిస్థానముగా వ్రాసినాఁడు. ఇందునకాధారము శోధనీయము."

ఖండనము. అప్పకవీయమునందు యతి పండ్రెండవయక్షరమనియు సులక్షణసారమందుఁ బదునాల్గవయక్షరమనియుఁ జెప్పఁబడియున్నది. సంస్కృతగ్రంథములలో విశ్రమముతొమ్మిదవచోటనని చెప్పఁబడియున్నది. "జసౌజసయలావసుగ్రహయతిశ్చ పృథ్వీగురుః" అని వృత్తరత్నాకరము. అనఁగా నష్టమస్థానము తరువాతను నట్లపై నవమస్థానముతరువాతను ననఁగాఁ బాదాంతమునను విశ్రామమనియీనికర్థము. పింగళచ్ఛందములో నగ్నిపురాణములోను శ్రుతబోధములోను నిటువలెనేలక్షణములున్నవి. ఏతదనుగుణముగాఁ జెప్పఁబడియుండుపాదములనీదిగువను దాహరించుచున్నాఁడ.

౧. ఎఱ్ఱాప్రగడ నృసింహపురాణము 3 ఆశ్వాసముఉపాంతపద్యము॥
రమాకుచపరిష్క్రియా * ప్రణతదానరతోద్యదయా.

౨. శృంగారనైషధము 2 ఆశ్వా. అంత్యపద్యము:—
ప్రతాపగుణభూషణా * పరిణతార్థసంభాషణా.

౩. జైమినిభారతము 2 ఆ, అంత్యపద్యము:—
బుధావనపురూరవా * భుజగజిద్భుజా భైరవా.

౪. వసుచరిత్ర 1 ఆశ్వా, అంత్యపద్యము:—
కబంధహారధీరతా * కరకరాసికృత్తత్రుటత్

౫. ఆంధ్రభాషార్ణవము. ద్వితీయకాండము అంత్యపద్యము:—
పటీకృతహరిత్తటీ * స్ఫటికనిర్మలస్వాకృతీ.

౬. వకుళలంకవీరభద్రకవి వాసవదత్తాపరిణయము. 2 ఆశ్వా:—
ధరాచరణనూపుర * స్థగితరత్నరుక్పీఠికా । పురీ.

అయినను నప్పకవిలక్షణంబునకులక్ష్యంబులును బ్రామాణికంబులును లేకపోలేదు. నన్నయభట్టారకుండు 12 వ యక్షరము యతిగా గ్రహించి యున్నవాఁడు.

౧. అమిత్రమదభేదియొక్క రుఁడ * యమ్మృగాన్వేషణ
భ్రమాకులితచిత్తుఁడై తగిలి * పాఱుచుఁ గొంచుఁ దటఁగ్ ॥ ఆది, ఆ2

౨. సమస్తభువనాశ్రయావినయ * సత్యనిత్యోదయా. అర. ఆ. 2

౩. హరిశ్చంద్రనళోపాఖ్యానము, తృతీయాశ్వాసాంతపద్యము
"పురాహితపురాహితప్రదర * భూషితాశాంబరా"

౪. కనుపర్తియబ్బయామాత్యుని కవిరాజమనోరంజనము. 5 ఆ.
గదాకరముదాకరద్యుతివి * కస్వరా సుస్వరా॥

ఇఁక నన్నయభట్టుయొక్క ద్వాదశస్థానవిశ్రమమునకు సాంప్రదాయికప్రమాణంబును; సులక్షణసారముయొక్క పదునాల్గవచోటి యతికి మూలంబును సత్కవిప్రయోగంబులును నాకుఁ దెలియకున్నవి.

III. మూఁడవయాక్షేపణ. "ఇందు బుక్కమాంబ నాగమాంబిక యను ప్రయోగవిశేషముండు గానంబడెడి. ఇటఁబోనరుక్త్యము కాన నవ్యాడినని కొందఱు భావించుచున్నారు. బుక్కమాంబాదిశబ్దములకులక్షణ

మహోబలపండితీయమునందుఁ గల్పింపఁబడియున్నది. దాని ననుసరించి సీతారామాచార్యులవారును వ్రాసియున్నారు. బుక్కమాంబయనుచో బుక్కమ్మయ నెడియమ్మయని పునరుక్తిదోషముమానుపుకొనవచ్చును."

ఖండనము. బుక్కమాంబాదికమును బ్రయోగవిశేషమని వేంకటరమణరావుగారువలుకుటచే నదిదోసమని వారియభిప్రాయము వెల్లడియగు. ఆ. 1 పద్యము 27 నకు బ్రౌనుదొరవారిటీకలోనిట్లు వ్రాయఁబడియున్నది. "ఈపద్యమున రెండవచరణమందు బుక్కమాంబయన్నచోట నంబాశబ్దతద్భవమైన యమ్మయనునది తేలఁబలికిన నమర్థమైయున్నది. కనుక బుక్కమయనియుండఁగా దానిపైని మరలనంబాశబ్దముప్రయోగించినందునఁబౌనరుక్త్యముగాఁ గానఁబడుచున్నది. ఇందుకు ॥శ్లో॥ ఆర్యాంబాదికశబ్దాస్స్యుః శ్రేష్ఠతావాచకాయతః। తత స్తదంతశబ్దేభ్యో నైవ శ్రేష్ఠార్థగోచరాః అని యథర్వణవచనము. ఈతీరున నున్నప్పటికిని నీప్రకారము ప్రయోగించుటకు మూలమేమో తెలియదు. ఈటీక ప్రథమార్ధమునకు రావుగారి మాటలు పౌనరుక్త్యములైయున్నవి. నారనునటుల బుక్కమాంబాదికము దుష్టప్రయోగముకాదు. ఆదిపర్వము 1 ఆ. 9 పద్యములో "నన్నపార్యుఁ"అనుప్రయోగము నన్నయభట్టారకుండును; ఆరణ్యపర్వశేషమందు సూర్యనాగ్యునకును బోతమాంబికకును" అని యెఱ్ఱాప్రగడయు; విరాటపర్వంబు మొదట "అన్నమాంబాపతియనఘులు కేతనమల్లనసిద్ధనామాత్యవరుల" ననియు; గద్యంబులనుదత్పర్వంబునను గొమ్మనామాత్యుండనియు; నుత్తరరామాయణంబునఁ గొమ్మనమంత్రియనియుఁ దిక్కనార్యుండునుఁ బ్రయోగించియున్నారు. తిక్కనయంకితమందిన దశకుమారచరిత్రములోఁ దిక్కనామాత్య, ప్రోలనార్య సంకమాంబా కేతపార్య కొమ్మనామాత్య, ప్రయోగములు కేతన చేసియున్నాఁడు. పెద్దయార్యయని ప్రతాపరుద్రీయ వ్యాఖ్యానమునందు మల్లినాథసూరిపౌత్త్రుండగు వ్యాఖ్యాత ప్రయోగించియున్నాఁడు. అహోబల పండితీయమునఁ బూర్వోక్తాథర్వణ వచనమునకునిట్లువ్యాఖ్యవ్రాయఁబడియున్నది. "రామయప్రభుఁడు, రామయమంత్రి

రామయప్రధానుఁడు, కోనమాంబ ఇత్యాదయోనప్రయోగార్హాశ్శబ్దాః । కింతు రామప్రభుఁడు, కోనాంబ, ఇత్యాకారేణ ప్రయోగార్హాః. లకుమాంబాకుమారేత్యాది ప్రయోగస్తు ప్రౌఢోక్తిమాత్రనిష్పన్న ఇతిజ్ఞేయం" భారతప్రయోగములుండఁగా నరసభూపాలీయమునుండి లకుమాంబా ప్రయోగమేలచూపఁబడెనో నాకుఁదెలియదు. అథర్వణకారికలటీకయందును నీవిధముగా నేయుటులున్నది:—

"యతః - ఏహేతువువలన, ఆర్యాంబాదికశబ్దాః . అయ్య అమ్మ మొదలగుశబ్దములు, శ్రేష్ఠతావాచకాః - శ్రేష్ఠత్వమును దెలుపునో, తతః - ఆ హేతువువలన, తదంతశబ్దేభ్యః - అవియంతమందుఁగలశబ్దములకంటెఁ బరమందు, శ్రేష్ఠార్థగోచరాః - శ్రేష్ఠమును దెలుపునవి, నైవ - కానివియే'' అనఁగా నేహేతువువలన నార్యాంబాదికశబ్దములు శ్రేష్ఠార్థమును దెలుపునవియో యాహేతువువలన నాశబ్దములంతమందుఁగల శబ్దములకంటెఁబరమందు శ్రేష్ఠార్థగోచరములుగావనిభావము- కావున 'రామయప్రభుఁడు, తిమ్మయప్రభుఁడు, కోనమాంబ' ఇత్యాదులు ప్రయోగార్హంబులు గావు. రామప్రభుఁడు, తిమ్మప్రభుఁడు, కోనాంబ' ఇత్యాదులు ప్రయోగార్హంబులు. కాఁబట్టి కవిత్రయమువారి ప్రయోగంబు లున్నకతన నహోబలపతి చెప్పినప్రకారము లకుమాంబాదికము ప్రౌఢోక్తిమాత్రనిష్పన్నమని యెంచవలెను. వేంకటరమణరావుగారి ప్రయోగమునకు నహోబలపండితీయమున లక్షణము కల్పింపఁబడియున్నది అని వ్రాయుట శ్రీపూండ్లరామకృష్ణయ్య పంతులుగారునుడివినట్లు కడునాశ్చర్యకరముగానున్నది. ఇంతియకాక యాలక్షణము ననుసరించి 'బ - సీతారామాచార్యులవారు ప్రౌఢవ్యాకరణమునందును వ్రాసియున్నారు.' అనుట మఱియును వింతగానున్నది. ఆచార్యులవారిసూత్రము వేఱు. అదిసోదాహరణముగనిచట వ్రాయుచున్నాఁడను. 'శ్రేష్ఠతావాచకంబులగు నార్యాంబాద్యర్థకశబ్దంబులు పరంబులగుచో నన్నియచ్చులకు సంధి నిత్యము. ఉ. రామయ్య సోమయ్య సీతమ్మ లక్ష్మమ్మ ఆదిశబ్దము అన్న అక్క అప్పలను దెలిపెడు.' పైయథర్వణ

వచనమువలన బుక్కమాంబయను ప్రయోగము బుక్కమ్మకంటె నెక్కువ పూజ్యార్థవాచకము కాదనియు నీరెండింటికి నొకటియే యర్థమనియుఁ గనఁబడుచున్నది. కాకమానిమూర్తి రాజవాహనవిజయములో 'ఎంచెదన్ ! భారతకర్తృతాచణుల నన్నయఁదిక్కన నెఱ్ఱనార్యులన్' అని ప్రయోగించి యున్నాఁడు-ఇచ్చట నొక్క యెఱ్ఱన గారికి నధికపూజ్యత యగునటు లార్యపద ప్రయోగము చేసినాఁడని యెంచ నొప్పదుగదా? నృసింహపురాణములోని యెఱ్ఱాప్రగడగారి " నన్నయతిక్కనార్యులన్ "అను ప్రయోగమునందు "ఆర్య" శబ్ద ముభయనామంబులతో నన్వయించును.

IV. నాల్గవయాక్షేపణ. మఱియు సీరాముసేనయను గ్రామ్యపద ప్రయోగ మొండు గాననయ్యెడిని.

ఖండనము. 'పామరవ్యవహారైకప్రసిద్ధం గ్రామ్యముచ్యతే' యని ప్రతాపరుద్రీయము. పరవస్తురంగాచార్యకృత కావ్యసంగ్రహమున " ఆఁడువస్తాఁడు" అనియు, నరసభూపాలీయమందు " కటిగల్లములు-చన్నులు కన్నులు, అనియు నుదాహరణములు వక్కాణింపఁబడినవి. 'గల్ల కటి శబ్దౌ కపోలజఘనపరత్వేన గ్రామ్యప్రయుక్తౌ' అని ప్రతాపరుద్రీయమున వ్రాయఁబడియున్నది. చన్నుఁగవ కన్నుదోయి యనవలయునని 'మది రాక్షిచెవులుతొమ్మిది లెక్కలనరాదు' అను పద్యమున నప్పకవి వ్రాసియున్నాఁడు. కేవలము పామరులభాషయే గ్రామ్యమనఁబడును. పామరులు వాడినను నార్యులుకూడ వాడినట్లేనియాభాష గ్రామ్యము కాదు. బ్రౌను దొరవారిమనుచరిత్రమందు సీరాముసేనయను పదమువిషయమై టీకలో నిటుల వ్రాయఁబడియున్నది. 'అనేకములని చెప్పునర్థమందు శ్రీరామసేన యని లోకవాడుక గలదుగనుక చెప్పినాఁడని తెలియవలెను, సీరాముసేన వైకృతముగనుక శూద్రులే యనెదరనియు లోకవాడుక. అనఁగా గ్రామ్యమనియు భ్రమించి రావుగారు సీరాముసేన గ్రామ్యమనియాక్షేపించిరని తోఁచుచున్నది. ఓగిరాలజగన్నాథముగారి శుద్ధాంధ్రనిఘంటువు నందును

సీతారామాచార్యులవారి శబ్దరత్నాకరమందును నీప్రయోగ ముదాహరింపఁబడియున్నది. 'సీరామతాత' యని శ్రీరామరక్షకు బదులనెదరు.

V. అయిదవయాక్షేపణ. 6 వయాశ్వాసములోనొక సందర్భమున నొకవర్ణనమందుఁజేరువనేయున్న 24-31 పద్యములలో 'సానఁబట్టిన యనంగుని మోహనబాణమో యనఁ' అనియుపమానవాక్య మొకటియే యుండుటవలనఁబునరుక్తిదోషముసంభవిల్లుచున్నదనితోఁచెడిని-ఇది లేఖక ప్రమాదజనితమో, లేక యొకదానికొకటిపాఠాంతరమో.

ఖండనము.24 వపద్యమాస్థలములోనుండక 31 వపద్యమునకుముందుఁ బక్షిప్తముగా నుండనోపుననియు, 31వపద్యము కవిభణితమనియునాకుఁ దోఁచుచున్నది. అందులకుఁగారణములువివరించెదను. మొదటనిచటఁబద్యములుసంక్షేపించి వ్రాయుచున్నాఁడను.

23 ప. ఘురుహూతునిశాసనమునఁబుంజికస్థలపార్థి తపస్సుచేయుచున్నవనమునకువచ్చెను- 24 ప. చిలుకలుముద్దుఁబల్కులకుఅను పద్యము. శుకవాణియు ఘనవేణియునగు వేల్పుఁదొయ్యాలి యాలసవిలాసయానముతో నామునిసన్నిధికి సానఁబట్టిన యనంగుని బాణమో యనునట్లు వచ్చెను.

26 ప.వసంతఋతువుసంప్రాప్తముకాఁగామలయానిలము వీఁచుచుండెను తుమ్మెదలరొదలు మించెను-లవలీవల్లికలుచిగిర్చెను 27 ప తరులతాశ్రేణులందుఁ జిగురులుప్రకాశించెను. 28 ప విరహిజనులకు బాధ కలుగునట్లు దేవతాస్త్రీలు హిందోళరాగముతో గానముచేసిరి,భ్రమరఝుంకారములువెలసెను. కోవెలలుకూసెను.

29 ప.చల్లగాలియువెన్నెలయుఁదుమ్మెదలరొదలునుగోవెలకూఁతలును మనోహరములైయొప్పెను. విరహిణీస్త్రీలకుఁదాపమునునితరులకునిష్టార్థసిద్ధియు నతిశయిల్లెను.

30 అట్టిసమయమందుసఖులుసేవింపఁగా విలాసయానముతోనుమృదుమధుర వాక్యములతోను వెడనగవులతోను బుష్పములుకోసెడు మినచేత.

31 ప.(అలకనిజీబులోఁగుసుమము అను పద్యము.)కుసుంబాపావడయు సన్నని పయిఁటయు ధరించి కొప్పున నెఱ్ఱగలువలు చెరివి కుచములయందుఁ గస్తూరి పూసికొని మన్మథుని సమ్మోహనాస్త్ర మోయనునట్లు కాలియందెలు ఘల్లుమన నా ముని యెదుటఁ బెన్నిధివలెనే పొడకట్టెను.

32 ప. అట్లుట్టిపడినట్లుండఁగా నా మునికిఁ బొడకట్టు మంద్రస్వరముతోఁ బాడుచు నతని నోరచూపుతోఁ జూచుచుండఁగా.

33- 35 ఆమె సొంపుఁ గని మన్మథపరవశుఁడై తపసి యామెతోఁ గలసె.

ఇవి పరిశీలించిచూడఁగా 24 వ పద్యమా చోటనుండిన నసందర్భమనియు,31 వ పద్యస్థానమందునే యుండవలయుననియు నూహింపవలసి యున్నది. కాఁబట్టి 24 వ పద్యము ప్రక్షిప్తమగుట స్పష్టము. అట్టిప్రక్షిప్తము లీకథాభాగములోనే 36 వ పద్యము తరువాతనొకటియు 39దవ వచనము తరువాత రెండును నుండుట మీఁదియనుమానమును బలపఱచుచున్నది. 24 వ పద్యమున నచ్చరముని పాలికి వచ్చెనని చెప్పఁబడి యున్నది. అట్లువచ్చినతరువాత ముని యామెను జూచియుండఁడని మనము భావింపవలనుగాదు. అట్లుచూచియుండినచో 29 వ పద్యముతరువాత నవ్యవహితముగా 32 వ పద్యము చెప్పఁబడియుండవలెను.

32 వ పద్యమావశ్యకమును గవికృతమునని యొప్పుకొనవలసినదిగనుకను 31 వ పద్యములోఁ "బొడకట్టె" నను క్రియ నుపయోగించి 32 వ పద్యములో నత్తెఱంగునఁ బొడకట్టియని యాక్రియనే ప్రయోగించుటచేతను 31 వ పద్యము కవికృతముగాక తప్పదు. 31 వ పద్యమావశ్యకమైనచో 24 వ పద్య మనవసరమును బ్రక్షిప్తమునుగాక తీఱదు.

ఇఁకఁ గథాసందర్భమును జెఱచు దోషములరెండింటిని శ్రీవేంకటరమణరావుగారు సమారోపించిరి- వాని నీక్రిందవ్రాసెదను.

VI. ఆఱవయాక్షేపణ.॥ ఔషధసిద్ధుఁడొకనాఁడు ప్రవరుని యింటికిఁ గుతపకాలమందు వచ్చెను- ప్రవరుఁడతని నిష్టమృష్టాన్నముచేత సంతుష్టునిఁ

జేసినపిమ్మటనాదినముననే పాదలేపముఁ బూయించుకొని హిమవంతముఁ బూడఁబోయెను. అతఁడుకొంతసేపు తన్నగవిశేషములఁ జూచి మధ్యాహ్నమైనదని యింటికి నేఁగ నిశ్చయించె నని పెద్దన్నగారు చెప్పియున్నారు. సిద్ధుఁడుపొద్దుననే వచ్చి భోజనముచేయకయే ప్రవరునికిఁ బాదలేపమిచ్చి యుండవలెను. సిద్ధాగమనసమయమును దద్భోజనవిషయమును మార్కండేయ పురాణములో మారనకవీంద్రుఁడు చెప్పియుండలేదు. అందుచేతఁ గథయం దీలోపము లేదు.''

ఖండనము. సంస్కృతపురాణములోఁగాని యాంధ్రీకరణమందుఁగాని మనుచరిత్రమందుఁగాని యీపట్టువఁ గథాంశములలో భేదమేమియు లేదు. కథాసందర్భములం బట్టిచూడఁగా నన్నిగ్రంథములయందును బ్రవరుఁడు మఱునాటియుదయ మగ్నిహోత్రములౌపాసనయుఁ జేసికొని హిమవన్నగమునకు వెళ్లినట్లులు కనుపించుచున్నది. ఇది తెలియక శ్రీరావు గారూరక యాక్షేపించినారు. నాసిద్ధాంతమునకుఁ గారణము విశదీకరించెద-

ఈవిషయమునకు సంబధించినమట్టుకు సంస్కృత పురాణములోని కథను సంక్షేపించి యిచట వ్రాయుచున్నాఁడను. అదియేమనఁగా:—

అనేకౌషధులప్రభావము నెఱిఁగినవాఁడును మంత్రవిద్యావిశారదుఁడు నగునతిథి యొకఁడొకనాఁడు ప్రవరునియింటికివచ్చి యతనిచేత నభ్యర్చితుఁడయి తాఁజూచిన సమస్తదేశతీర్థాదులగుఱించి యతనికిఁ జెప్పి యొక "పాదలేపము"చేత ననర్గళగతితో దినార్ధమున సహస్రయోజనములు నడచెదనని చెప్పెను. అంతటఁ బ్రవరుఁడు "సహస్రయోజనానాం హి దినార్థే న వ్రజామి యత్। అయాస్యామీతి సంచిత్య తదర్థేనాపరేణ హి ". ఒకదినార్ధము(ఒకపూఁట) సహస్రయోజనములు వెళ్లి రెండవపూఁట నాటికిఁ దిరుగ వచ్చెదనని తలంచి తనపాదములకుఁ బాదలేపము పూసికొని హిమవత్పర్వతమును జూచుటకు వెళ్ళెను- అట్లుచూచినప్పుడు పాదలేపము మంచువలనఁ గరఁగిపోయెను. చూచిచూచి తనివినొందక యీవినోదములను తేపుచూ

చేదఁగాకయని యనుకొని యింటికి నేగనిశ్చయించెను. పాదలేపముకరఁగి పోవుటవలన నతని పాదములు లేవకపోయెను. "ప్రయాస్యామిక్రియాహాని మగ్నిశుశ్రూషణాదికం। కథమత్రకరిష్యామి సంకటం మహదాగతం"అని దుఃఖించుచు దారిం జప్పుతపోధను లెవరైన లభింతురేమోయని వెదకుచు వరూథినింజూచి యామెతోనిట్లనియె. ‹‹నాకిఖిలకర్మములకుహాని లేకుండఁగాక. నేనుసూర్యాస్తమయములోఁగా నాయిల్లుఁజూచునటులఁజేయుము ‹హానిర్నోఖిలకర్మణాం; సాత్వంకింబహునోక్తేన తథాకురుయశస్విని। యథానాస్తంగతేసూర్యే 'పశ్యామి నిజమాలయం.' ఆమెవలపును నిరాకరించి గార్హపత్యాగ్నిని నాదినమున నేసూర్యుండుండఁగా నిల్లుఁదాఁజూచుగాకయని ప్రార్థించి తదనుగ్రహంబున నిమిషంబులో నింటికి నేగి సమస్తకర్మములు యథావిధిగాఁజేసెను. (తథాహమద్యస్వంగేహంపశ్యేయం సతిభాస్కరే। తేనసత్యేనపశ్యేయంగృహస్థోద్యదివాకరం। యథాప్రోక్తం ద్విజశ్రేష్ఠశ్చకారసకలాఃక్రియాః)

ఈమూలకథనుండి యీక్రింది యభ్యూహాలు చేయవచ్చును. సిద్ధుఁడతిథిగావచ్చెనుగనుక నతనిని భోజనాదిచే సంతుష్టుఁజేయక ప్రవరుఁడు పంపియుండఁడు. శ్లో॥ఆసనాశనశయ్యాభిరద్భిర్మూలఫలేనవా। నాస్యకశ్చిద్వసేద్గేహే శక్తితోనర్చితోఽతిథిః ॥అనిమనుస్మృతి-4 అధ్యా- 29 శ్లో-వైశ్వదేవసమయమందువచ్చినవాఁడే యతిథియనిపించుకొనునుగనుక పెద్దన్నగారు చెప్పినటుల సిద్ధుఁడు కుతపకాలమందువచ్చెను.

శ్లో॥దూరాధ్వోపగతంశ్రాన్తం వైశ్వదేవఉపస్థితం । అతిథింతవిజానీయాన్నాతిథిఃపూర్వమాగతః॥అనిపరాశరస్మృతి,అధ్యా-42 వ శ్లో-సిద్ధుఁడెప్పుడువచ్చినను బ్రవరుఁడుభోజనాంతరము హిమవన్నగమునకు వెళ్లలేదు.ఏలయనఁగాఁ బ్రవరుఁడు మొదటిపూఁటవెళ్లి రెండవపూఁటనింటికిరాఁదలఁచుకున్నాఁడు. సిద్ధుఁడుపూర్వాహ్ణమందెవచ్చెనని శ్రీవేంకటరమణరావుగారు భ్రమించినటుల మనమునుభ్రమించి సిద్ధునినుండమనియు

భోజనసమయమునకు మరలివచ్చెదననియుఁ జెప్పి ప్రవరుఁడు మొదటి పూఁటనే హిమవత్పర్వతమునకు వెళ్లెననికథలోఁ జెప్పఁబడియుండును గనుక నాభ్రమకూడదు. మఱియునట్లేని సిద్ధుఁడు ప్రవరునితోఁ గలసియే హిమవన్నగమునకు వెళ్లియుండును గనుక నాదినమునఁ బ్రవరుఁడు మంచుకొండకుఁ బోలేదని సిద్ధాంతమగుచున్నది. మఱియు మఱునాఁడు ప్రాహ్ణమందు నగ్నిహోత్రములు నౌపాసన చేసికొని (అగ్నిహోత్రంచ జుహుయాదాద్యంతేద్యునిశోః సదా-మను 4 అ 25 శ్లో.) సిద్ధునినంపి హిమవన్నగమునకు నతఁడు వెళ్లెననికూడ నేర్పడుచున్నది. పూర్వరాత్రము సిద్ధుఁడున్నప్పటికి నతిథిత్వమునకు భంగము కలుగదు. శ్లో॥ ఏకరాత్రంతు నివసన్నతిథిర్బ్రాహ్మణః స్మృతః అనిత్యంహి స్థితిర్యస్మాత్తస్మాదతిథిరుచ్యతే ॥ మనుస్మృతి 3 అధ్యా. 102 శ్లో. మారన్నగారి యాంధ్రీకరణము మాతృకతో సరిగానున్నది. దానిఁ గనుఁడు.

చ॥ అతిసుకుమారమూర్తి ప్రవరాఖ్యుఁ డుదాత్తుఁడు వేదపారగుం
డతిథిజనార్చనాభిరతుఁడై చరియించుచు...సకలావనీతలవిశేషము లెల్లను।
ప్రీతిఁ గన్గొనన్। మఱిఁ గడుఁ గోరుచుండ నొకనాఁడొక యాపసిద్ధుఁ డింటికిన్

ఉ॥ వచ్చిన నాద్విజుండతని వందనపూజల హృష్టచిత్తుఁ గాఁ। జెచ్చెరఁ జేసి......ఇచ్చోట వందన, పూజ, అను శబ్దంబులవలన భోజనముఁ గూడ నర్థమని స్పష్టమగుచున్నది. శ్రీరావుగారు విపరీతముగా నర్థము చేసి యిచట భోజనప్రశంస లేదనుట యాశ్చర్యముగానున్నది. "నరుఁడేగు భోజనసహస్రము సాఁబగలింటిలోపలన్" (నాఁపగలింటియను సరస్వతీ పత్త్రికా ముద్రితపాఠ మసాధువని తోఁచెడిన్ ("తనివి చనక యింక నెల్లి చనుదెంచి మేర్పడఁ। జూతు నిన్నగంబు సొంపు పెంపు" "ఇనుఁడు గ్రుంకకుండ నిపుడ యింటికరుగువాఁడఁ గాక" "అగ్నిప్రసాదంబున నెప్పటియట్ల శీఘ్రగమనంబు వడసి నిజగృహంబునకరిగి. నిత్యక్రియాకలాపంబులు నిర్వర్తించె-"

మార్కండేయపురాణములో లేనట్టియు మనుచరిత్రమునం దున్నట్టియు నీకథాంశములు పైకారణములవంటి కారణముల చేతఁ బెద్దన్నగారు తమ

సర్వంకషప్రజ్ఞంబట్టి తమగ్రంథలలామంబున నెలకొల్పియున్నారు. సిద్ధుఁడు ప్రవరునియింటికిఁ గుతపకాలమందు వచ్చెను. కుతపకాలమన దినమందుఁ బదునాల్గు గడియలమీఁది ముహూర్తము. "అహ్నోముహూర్తా విఖ్యాతా దశ పంచ చ సర్వదా। తత్రాష్టమో ముహూర్తో యః స కాలః కుతపః స్మృతః' అని మాత్స్యపురాణము. అప్పుడే వైశ్వదేవసమయము గనుక నతఁడతిథియాయెను. కుతపుఁడనగా నతిథియని యర్థమందుచేత నేగలిగినది. వైశ్వదేవంబుచేసి,

క॥ విను దివసాష్టమభాగం। బునఁ దనద్వారమునకుఁ బోయి కడుబ్రియం।
బున నతిథి నరయవలయుం। దనయ తదర్చనకు నెనయె ధర్మువులెందుఁ ॥

అని మార్కండేయపురాణము, 3 ఆ 153-154

ఈవేళకు సిద్ధుఁడు వచ్చెననుటయుఁ బ్రవరుఁడతని "నిష్టమృష్టాన్నకలన సంతుష్టుఁజేసి" యతనివలనఁ "బుణ్యతీర్థమహిమ వినుటయు" నామధ్యాహ్నమందుఁ బ్రవరుఁడింటనుండె ననియు స్థిరపడుచు. సహస్రయోజనానాం అనుశ్లోకములో నిశ్చయించుకొనిన ప్రకారము ప్రవరుఁడు, ద్వితీ ఆశ్వా 12 వ పద్యమున నిపుడు మధ్యాహ్నమయినది. ఇచటి చోద్యంబులను ఱేపుచూచెద ననుటయు "వేలిమియుఁ సురార్చనయు విప్రసపర్యయుఁ జిక్కెఁ" ననుపద్యంబు సెప్పుటయుఁ బ్రవరుఁడామఱునాటి మధ్యాహ్నమున హిమవత్పర్వతమున నుండెననియు నాపాహ్ణమందు నచటికి బయలుదేరెననియు సూచించుచున్నవి. కాఁబట్టి పెద్దన్నగారీవిషయములో సంస్కృతాంధ్ర మాతృకల నతిక్రమించి స్వతంత్రింపలేదని స్పష్టమగుచున్నది. కథాభాగమందు నాక పిండుఁడు ".ఓం ప్రథమమునఁ "గథ మఱచినాడఁ" ననుటకంటె వేఱేమియును వింతలేదు శ్రీ వేంకటరమణరావుగారిసుమంతయు నాలోచింపక యింతటి దోషమాకవిసింహునిపైఁబెట్టుట యెంతయు శోచనీయముగానున్నది.

VII. ఏడవయాక్షేపణ. ప్రవరుఁడు సాలగ్రామదానము సయితముఁ బ్రతిగ్రహింపఁడని మొదటియాశ్వాసములోఁ జెప్పుటయు నతనియింటివారు గ్రహణసంక్రమణాదులయందు రాజువలన దక్షిణలు గ్రహించు విషయమై

మాయాప్రవరుఁడు 3 వ- ఆశ్వాసములో నుడువుటయుఁ బరస్పరవిరుద్ధములుగా నున్నవి.

ఖండనము. అన్నియు నసత్యములాడి వరూథినీమన స్సమాధానము కొఱకుఁ బ్రవరునియింట ధనధాన్యశూన్యత స్థిరపఱచునపుడు మాయాప్రవరుఁడు నిజప్రవరునియందు దానగ్రహణదోషము మోపినాఁడు పైఁగా నెచటనుండియువచ్చుబడిలేదనినమ్మించుటకై యీదక్షిణలుంగూడ రాలేదని చెప్పకతీఱదు. అట్లుచెప్పుటచే నిజప్రవరునియింటికి వారికినే విధమైనలోపము రాదు. శ్రీవేంకటరమణరావుగారి యాక్షేపణ యొక యాక్షేపణగాదని వారిమనస్సునకే సందేహము కలిగి యున్నట్లే కనుపించుచున్నది. ఈదానస్వీకారము „మాయాప్రవరునిచేఁ జెప్పఁబడిన విషయముగనుక సత్యము కాదనితలఁచుటకువీలు లేదు" అని వ్రాసియున్నారు. అన్ని యసత్యముల నిదిమాత్ర మెందుకు సత్యము కావలెనో తెలియకున్నది. „రెండుచోట్లయందును బ్రవరునిగుణచింతనమే ప్రధానము." అనివ్రాసియున్నారు. రెండవచోటఁ గూడ నెందుకుఁ బ్రధానము కావలెనో తెలియదు- శ్రీరావుగారుచేసినయాక్షేపణలన్నియు నీపైఁజెప్పినయేడే. ఒకటియును దోషము కాదని యీపైకారణములవలన స్పష్టమగుచున్నదిగదా- శ్రీరావుగారు తమయుక్తి పాండిత్యలోపములు తెలిసికోఁజాలక యిట్టియాక్షేపణలఁజేసి వ్రాసినవ్యాసముఁబిరికారూపమున నానందముద్రాశాలాధికారులచే ముద్రితమైనపుస్తకరాజమునఁగళంకముంబోలెఁగానిపించుట మిక్కిలి శోచనీయముగానున్నది.

ఇట్లు.

విధేయుఁడు,

బి. రాజన్న, బి. ఏ.

ధారాకోట దివాన్‌జీ, గంజాముమండలము.